Follow :
https://www.udayageethika.com
# ఉదయ గీతిక
UDAYA GEETHIKA సమగ్ర జాతీయ తెలుగు దినపత్రిక
శుక్రవారం 28, నవంబర్ 2025 | వెల: రూ.2/- | సంపుటి: 01 | సంచిక: 02 | పేజీలు: 04





## రాష్ట్ర ప్రగతిని ప్రతిబింబించేలా
# రైజింగ్-2047 పాలసీ

• ప్రపంచంతో పోటీపడేలా నైపుణ్య యువత • మూడు రీజియన్లుగా రాష్ట్ర ఆర్థికాభివృద్ధి • గ్లోబల్ సమ్మిట్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష • పాలసీ డాక్యుమెంట్‌పై భేటీలో చర్చ • రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, యువతకు మెరుగైన ఉపాధి లక్ష్యంగా విజన్-2047కు సిద్ధం

హైదరాబాద్, నవంబర్27 (ఉదయ గీతిక న్యూస్):

**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025పై రోజూ వరుస** సమీక్షచేపట్టిన సీఎం రేవంత్ రెడ్డి గురువారం పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో రోజుకో అంశంపై చర్చి స్తున్నారు. తెంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్‌పై ఈ భేటీ లో చర్చించారు. పాలసీ డాక్యుమెంట్ పై సీఎం రేవంత్ అధికారులతో సిఎం దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా.. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్ ఉండాలని సూచిం చారు. 2034 నాటికి ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దేలా స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీలో ఉండాలని స్పష్టం చేశారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధిని మూడు రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. తెంగాణ పాలసీ, భవిష్యత్ ప్రణాళిక వివరించేలా పాలసీ డాక్యు మెంట్ ఉండాలని అధికారులకు సూచించారు. కాగా డిసెంబర్ 8,9 తేదీల్లో ఈ తెంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ జరగనున్న విషయం తెలి సిందే. ఈ ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానిం చనున్నట్లు సీఎం రేవంత్ ఇప్పటి వెల్లడించారు. కేంద్ర మంత్రులతో పాటు సమ్మిట్‌కు ఆహ్వానించాల్సిన దేశ, విదేశాలకు చెందిన వ్యాపారవేత్త, ప్రముఖ జాబితా ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. తెలంగాణ అభివృద్ధిని ప్రతిబింబించేలా తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్ ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. 2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు స్పష్టమైన రోడ్‌మ్యాప్, పాలసీ డాక్యుమెంట్ కనిపించాలని చెప్పారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని మూడు రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేసుకోవాలని చెప్పారు. *మిగతా 2లో..*

## గ్రూప్ 2 ఉద్యోగులకు
# ఊరట

• 2015 నోటిఫికేషన్ ఫలితాలు కొట్టివేతపై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే • జవాబు పత్రాల ట్యాంపరింగ్ జరిగినట్టు కేసు

హైదరాబాద్, నవంబర్27 (ఉదయ గీతిక న్యూస్):

గ్రూప్-2 ఉద్యోగులకు గురువారం హైకోర్టులో ఊరట లభించింది. 2015 నాటి నోటిఫికేషన్‌కు సంబంధించిన ఫలితాలను కొట్టివేస్తూ ఈనెల 18న సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై డివిజన్ బెంచ్ మధ్యంతర స్టే విధించింది. దీంతో 2015లో నోటిఫికేషన్ ప్రకారం పరీక్షలు రాసి, 2019లో నియామకమై, ఇప్పటికే విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు అలాగే కొనసాగనున్నారు. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. అప్పటివరకు మధ్యంతర ఉత్తర్వులు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. గ్రూప్-2 సర్వీసుల్లో 1,032 పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ 2015లో నోటిఫికేషన్ జారీ చేసింది. ఆ తర్వాత 2016లో అనుబంధ నోటిఫికేషన్ జారీ చేయగా, నవంబర్‌లో పరీక్షలు నిర్వహించారు. ఎంపికైన అభ్యర్థులకు 2019లో *మిగతా 2లో..*

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై
# తీవ్ర ఆగ్రహం

• వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశించినా రాకపోవడంతో ఫైర్
• 5న రాకపోతే నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తామని హెచ్చరిక
• న్యాయస్థానం ఉత్తర్వుల పట్ల గౌరవ మర్యాదలు ఉండాలని సూచన

హైదరాబాద్, నవంబర్27 (ఉదయ గీతిక న్యూస్):

అంబర్‌పేట్‌లోని బతుకమ్మ కుంట వ్యవహారానికి సంబంధించిన విచారణకు హైడ్రా కమిషనర్ గైర్హాజరవడంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై హైకోర్టు గురువారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అంబర్‌పేట్‌లోని బతుకమ్మ కుంటకు సంబంధించిన భూవివాదంలో స్టేటస్‌కో (యథాతథస్థితి) ఉన్నప్పటికీ పనులు చేశారంటూ హైకోర్టులో కోర్టు ధిక్కరణ వ్యాజ్యం దాఖలైంది. ఈ పిటిషన్‌లో రంగనాథ్ *మిగతా 2లో..*

## బీసీల గొంతు కోసింది బీఆర్ఎస్సే

• స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు తగ్గించింది ఆ ప్రభుత్వమే
• పార్టీ పరంగా ఇచ్చేందుకు సిద్ధమా?: సీతక్క

2



## ఇండస్ట్రియల్ ల్యాండ్ పాలసీ కొత్తదేం కాదు

• బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే దీనిపై చర్చ జరిగింది
• విద్యుత్ కేంద్రాల నిర్మాణంలో అవినీతి లేదు: మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

2



## కాళోజీ వర్సిటీ అవినీతిపై చర్యలేవి?

• కాంగ్రెస్ పాలనలో అవినీతి, అక్రమాలు, వివాదాల నిలయంగా కాళోజీ వర్సిటీ
• గవర్నర్, ఎన్ఎంసీ చైర్మన్‌కు ఎంఎల్ఏ హరీశ్‌రావు లేఖ

2






## రేవంత్ ముఖ్యమంత్రా.. రియల్ ఎస్టేట్ ఏజెంటా?

• 500 మంది కోసం.. 5 లక్షల కోట్ల ప్రజా ఆస్తులు ధారాదత్తం • అందులో సగం డబ్బు రేవంత్,కాంగ్రెస్ నేతల జేబుల్లోకే • బీసీలను వంచించిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి • రాజకీయాల్లో గెలుపోటములు సహజం • మళ్లీ గెలుస్తాం.. కేసీఆర్‌ను సిఎంను చేస్తాం • అసలు యుద్ధం 2028లో • తెంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేత కేటీఆర్

హైదరాబాద్, నవంబర్27 (ఉదయ గీతిక):

రేవంత్‌రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రిలా కాకుండా, రియల్ ఎస్టేట్ ఏజెంట్‌లా పనిచేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ప్రజల ఆస్తులుగా ఉన్న 9300 ఎకరాల పారిశ్రామిక భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర చేశారని విమర్శించారు. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి, ఇవ్వకుండా మోసం చేశారని ధ్వజమెత్తారు. కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఆ నియోజకవర్గానికి చెందిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు *మిగతా 2లో..*






## బీసీ బిల్లుపై ప్రధాని మోడీతో
# చర్చలకు సిద్ధం

• ప్రధాని మోడీ సమయం ఇస్తే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీకి వెళ్దాం
• రాష్ట్రంలోని అన్ని పార్టీల ఎంపీలు ప్రధానిని కలిసి వినతిపత్రం ఇవ్వాలి
• రాష్ట్ర ఎంపీల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
• పాల్గొన్న బీజేపీ ఎంపీలు.. బీఆర్ఎస్, మజ్లిస్ ఎంపీల గైర్హాజరు

హైదరాబాద్, నవంబర్27 (ఉదయ గీతిక న్యూస్):

**ప్రధాని మోదీ సమయం ఇస్తే బీసీ** బిల్లుపై చర్చించేందుకు సీఎం రేవంత్ అధ్యక్షతన ఢిల్లీ వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ప్రత్యేకంగా చర్చకు తీసుకురావాలని ఎంపీలను కోరారు. నిర్దేశిత ఫార్మాట్‌లో వాయిదా తీర్మానం ఇవ్వాలని లేదా ప్రశ్నోత్తరాల సమయంలో చర్చకు పెట్టాలని సూచించారు. అన్ని పార్టీల ఎంపీలు ప్రధానిని *మిగతా 2లో..*





# బీసీ బిల్లుపై ప్రధానితో చర్చలకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)



కలిసి వినతిపత్రం ఇవ్వాలని కోరారు. పార్లమెంట్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన గురువారం రాష్ట్ర ఎంపీలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, సురేశ్ షెట్కార్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రామసహాయం రఘురాంరెడ్డి, కడియం కావ్య, గడ్డం వంశీ, అనిల్‌కుమార్ యాదవ్, బీజేపీ ఎంపీలు రఘునందన్‌రావు, నగేష్ పాల్గొన్నారు. మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్, బీఆర్‌ఎస్ రాజ్యసభ సభ్యులు సమావేశానికి హాజరు కాలేదు. కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం, రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పథకాలతోపాటు 12శాఖలకు సంబంధించిన 47అంశాలపై ఇందులో చర్చించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా రాజకీయాలకతీతంగా ఎంపీల సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పార్లమెంట్‌లో ఎంపీలు అడగాలనుకునే సమాచారాన్ని వీలైనంత త్వరగా అందించేందుకు ఢిల్లీలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామన్నారు. పార్లమెంట్‌లో ప్రశ్నించాలన్నా, కేంద్ర మంత్రులకు విజ్ఞప్తులు ఇవ్వాలన్నా...నిర్దేశిత ఫార్మాట్‌లో సమాచారాన్ని ఎంపీలకు అందిస్తామని వివరించారు. కేంద్ర నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పథకాలపై గతంలోనే కేంద్రానికి లేఖలు రాశామని గుర్తు చేశారు. ప్రత్యేక విభాగంలో ఆ లేఖలు అందుబాటులో ఉంటాయని, వాటి ఆధారంగా కేంద్ర మంత్రులకు వినతిపత్రాలు ఇవ్వాలని సూచించారు. రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణానికి ‘తెలంగాణ రైజింగ్–2047’ పేరిట విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించబోతున్నామ ని తెలిపారు. దేశ, విదేశాల్లోని దిగ్గజ కంపెనీల ప్రతినిధులను తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతానికి కమిటీలు వేస్తున్నామని, ఆసక్తిగల వారు పేర్లు ఇస్తే కమిటీల్లో సభ్యులుగా వేస్తామన్నారు. ఎంపీలకు తెలిసిన ప్రముఖులు, దిగ్గజ సంస్థల వివరాలు ఇస్తే.. వారినీ సమ్మిట్‌కు ఆహ్వానిస్తామన్నారు.

# గ్రూప్ 2 ఉద్యోగులకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

నియామకపత్రాలు జారీచేశారు. అయితే ఓఎంఆర్ షీట్‌లోని పార్ట్– బీలో ఎరేజర్, వైట్‌నర్, బ్లేడ్ ఉపయోగించి దిద్దిన వారిని కూడా ఎంపిక చేశారని, పరీక్షల్లో అక్రమాలు జరిగాయని పేర్కొంటూ హైకోర్టులో వేర్వేరుగా ఆరు పిటిషన్‌లు దాఖలయ్యాయి. వీటిపై విచారణ చేపట్టిన జస్టిస్ నగేశ్ భీమపాక ధర్మాసనం.. ఫలితాలను కొట్టివేస్తూ ఈనెల 18న తీర్పు ప్రకటించింది. తప్పులు చేసిన వారిని తొలగించి, మళ్లీ సమాధాన పత్రాలను మూల్యాంకనం చేయాలని టీజీపీఎస్సీకి ఆదేశాలు జారీచేసింది.సింగిల్ జడ్జి తీర్పును సవాల్ చేస్తూ రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ డిప్యూటీ తహసీల్దార్ క్రాంతికుమార్ తదితరులు హైకోర్టులో అప్పీల్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. అప్పీలుదారుల తరఫు న్యాయవాది వాదిస్తూ.. ట్యాంపరింగ్, వైట్‌నర్, ఎరేజర్‌ల వినియోగించినట్లు తేలిందని చెబుతూ మొత్తం నియామకాలను రద్దు చేయడం సరికాదన్నారు. అలా ఉల్లంఘనకు పాల్పడిన వారి పత్రాలను తొలగించినట్లు కమిషన్ పేర్కొన్నా ఆ వాదనను సింగిల్ జడ్జి పరిగణనలోకి తీసుకోలేదన్నారు. ప్రతివాదుల తరఫు న్యాయవాదులు వాదిస్తూ ఓఎంఆర్ షీట్లలో వైట్‌నర్, ఎరేజర్‌లు వినియోగించిన అభ్యర్థుల పత్రాలను మూల్యాంకనం చేయడం చట్టవిరుద్ధమన్నారు. హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పునకు, టెక్నికల్ కమిటీ సూచనలకు విరుద్ధంగా ట్యాంపరింగ్ జరిగిన జవాబు పత్రాలను మూల్యాంకనం చేశారని చెప్పారు. వాదనలు విన్న ధర్మాసనం.. సింగిల్ జడ్జి తీర్పుపై స్టే విధిస్తూ మధ్యంతర ఆదేశాలు జారీచేసింది. టీజీపీఎస్సీ, ఇతర ప్రతివాదులకు నోటీసులు జారీచేసింది. కౌంటర్‌లు దాఖలు చేయాలని పేర్కొంటూ విచారణను ఆరువారాలకు వాయిదా వేసింది.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని గతంలో హైకోర్టు ఆదేశించింది. జస్టిస్ మౌషమీ భట్టాచార్య, జస్టిస్ మధుసూదన్‌రావు ధర్మాసనం ముందుకు ఆ పిటిషన్ గురువారం విచారణకు వచ్చింది. అయితే, హైడ్రా కమిషనర్ రంగనాథ్ వ్యక్తిగతంగా కోర్టు విచారణకు హాజరు కాలేదు. అంతేకాక, వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. ‘నా హాజరు ద్వారా కోర్టును ఇబ్బంది పెట్టదల్చుకోలేదు. విపత్తు నివారణకు సంబంధించిన పనులకు సంబంధించి ఇప్పటికే షెడ్యూల్ ఉన్నందున విచారణకు రాలేకపోతున్నాను. గురువారంతోపాటు భవిష్యత్తు ప్రొసీడింగ్స్ నుంచి కూడా నాకు మినహాయింపు ఇవ్వగలరు’ అని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్ ధర్మాసనానికి తీవ్ర ఆగ్రహం తెప్పించింది. కోర్టు ప్రొసీడింగ్స్, కోర్టు ఉత్తర్వుల పట్ల గౌరవ మర్యాదలతో ఉండటం నేర్చుకోవాలని గట్టి హెచ్చరిక జారీ చేసింది. ‘‘తన హాజరు వల్ల కోర్టును ఇబ్బంది పెట్ట దల్చుకోలేదు అంటూ రంగనాథ్ కోర్టు పట్ల సానుభూతి చూపుతున్నారు. కోర్టు అనుకుంటే కోర్టు ధిక్కరణదారులను సాయంత్రం వరకు కోర్టులోనే నిలబెట్టగలదు. కానీ అలాంటి చర్యలు తీసుకోవడం మా ఉద్దేశం కాదు. అవసరమైతే ఇక తప్పదు. భవిష్యత్తులో కూడా హాజరు నుంచి మినహాయింపు ఇస్తామని ఆయన ఎలా ఊహించుకుంటున్నారు?’ అని ప్రభుత్వ న్యాయవాదిని ధర్మాసనం ప్రశ్నించింది. ఏవీ రంగనాథ్ డిసెంబరు 5న వ్యక్తిగతంగా హాజరు కాకపోతే నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తామని హైకోర్టు ధర్మాసనం హెచ్చరించింది.

## రాష్ట్ర ప్రగతిని ప్రతిబింబించేలా

# రైజింగ్-2047 పాలసీ

(మొదటి పేజీ తరువాయి)

కోర్–అర్బన్ రీజియన్ ఎకానమీ, పెరీ–అర్బన్ రీజియన్ ఎకానమీ, రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీగా మూడు ప్రాంతాలుగా విభజించుకోవాలని సూచించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, యువతకు మెరుగైన ఉపాధి లక్ష్యంగా విజన్ 2047కు సిద్ధమౌతోంది. అందరికీ సమాన అవకాశాలు, సమీకృత అభివృద్ధే టార్గెట్‌గా రానున్న 22 ఏండ్ల కార్యాచరణను డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహిస్తున్న గ్లోబల్ సమ్మిట్‌లో ప్రభుత్వం ఆవిష్కరించబోతోంది. ఈ నేపథ్యంలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఈ సమ్మిట్‌పై సిఎం ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. రామకృష్ణారావు, ఉన్నతాధికారులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో పాలసీ డాక్యుమెంట్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వగా, ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్నఅపారమైన అవకాశాలను ప్రపంచ పెట్టుబడిదారుల ముందు ఆవిష్కరించడంతో పాటు ఇక్కడ పెట్టుబడులు పెట్టడం వల్ల కలిగే ప్రయోజనాలను ఈ రెండు రోజుల్లో సదస్సులో ప్రభుత్వం ప్రధానంగా వివరిస్తుంది. హైదరాబాద్ కోర్ అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ తెలంగాణను మూడు జోన్లుగా అభివృద్ధి సమతుల్యత సాధించాలని ప్రభుత్వం భావిస్తోంది. అదేసమయంలో గ్రామీణ ఆర్థికవ్యవస్థ బలోపేతం చేసేందుకు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేలా వ్యవసాయ కార్యాచరణ కూడా విజన్ డాక్యుమెంట్‌లో భాగమవుతుంది. ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, క్వాంటమ్ టెక్నాలజీ, కృత్రిమ మేధస్సు, స్టార్టప్, MSMEలు, టూరిజం, ఎగుమతులు వంటి రంగాల్లో రానున్న రెండు దశాబ్దాల్లో ఆర్థిక వృద్ధికి కీలకమవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. బ్లూ & గ్రీన్ హైదరాబాద్ లక్ష్యంగా తెలంగాణ 2047 డాక్యుమెంట్‌లో మూసీ పునరుజ్జీవం, దీనిలో భాగంగా 2959 చెరువులు, పార్కులు, అటవీ ప్రాంతాలను వాటి పూర్వ స్థితికి తీసుకురావటం లక్ష్యంగా పెట్టుకుంది. ఔటర్ రింగ్ రోడ్డు తరహాలో తెలంగాణకు మణిహారంలా రీజనల్ రింగ్ రోడ్డు, హై–స్పీడ్ మొబిలిటీ కారిడార్లు, రీజనల్ రింగ్ రైల్, 4 ఇండస్ట్రియల్ కారిడార్లు, 11 రేడియల్ రోడ్లను నిర్మించనుంది. వరంగల్, నిజామాబాద్, అదిలాబాద్, పెద్దపల్లి, కొత్తగూడెంలో కొత్త విమానాశ్రయాలను ఏర్పాటు చేయబోతోంది.

ప్రతీ ఏడాది రెండు లక్షల యువతకు, లక్షమంది నిపుణులకు విదేశీ ఉపాధికి అవసరమైన నైపుణ్య అభివృద్ధి టార్గెట్‌గా ప్రణాళికల రూపకల్పన, హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ కేంద్రాలుగా స్పోర్ట్స్ విలేజీల నిర్మాణం, మానసిక ఆరోగ్యం, యోగా, ధ్యానం, క్రీడలు, సాంస్కృతిక అవగాహనతో సమతుల్య యువత అభివృద్ధి కోసం హోలిస్టిక్ వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటు అంశాల్లో స్పష్టమైన భవిష్యతు ప్రణాళికలు రూపొందించారు. అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించటమే లక్ష్యంగా టూరిజం ప్రాంతాల అభివృద్ధి, నైట్ ఎకానమీ సిటీగా హైదరాబాద్ ఇమేజ్ ను క్రియేట్ చేయటం, బతుకమ్మ, బోనాలు, డెక్కన్ క్రాఫ్ట్ గ్లోబల్ పండుగలతో బ్రాండ్ తెలంగాణను విశ్వవ్యాప్తం చేయాలనే సంకల్పించారు. ప్రపంచ సినిమా రంగాన్ని ఆకర్షిస్తూ యానిమేషన్, గేమింగ్, ఫిలిం–టెక్ పరిశ్రమలకు తెలంగాణ కొత్త గమ్యస్థానంగా తీర్చిదిద్దాలని నిర్దేశించారు. రాష్ట్రంలోని ప్రతీ గ్రామంతో పాటు గ్లోబల్ సిటీ హైదరాబాద్ వరకు సమాన అవకాశాలు, స్థిరమైన అభివృద్ధి అనే లక్ష్యంతో ఈ తెలంగాణ విజన్ డాక్యుమెంట్ –2047 మార్గదర్శకంగా ఉండాలన్నారు.

# రేవంత్ ముఖ్యమంత్రా.. రియల్ ఏజెంటా?

(మొదటి పేజీ తరువాయి)

గురువారం తెలంగాణ భవన్‌లో చేరారు. వారికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. రేవంత్ రెడ్డి హిల్ట్ విధానం పేరుతో మరో భారీ కుంభకోణానికి తెరలేపారని ఆరోపించా రు. గతంలో ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం నుంచి పారిశ్రామికవేత్తలు చౌకగా భూములు తీసుకున్నారని, ఇప్పుడా భూముల్లో అపార్ట్‌మెంట్లు, విల్లాలు కట్టుకునేందుకు రేవంత్‌రెడ్డి అతి తక్కువ ధరకే అనుమతులిస్తూ రియల్ దందా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదారు వందల మంది కోసం రూ.5 లక్షల కోట్ల ప్రజల ఆస్తిని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో సగం డబ్బులు రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుల జేబుల్లోకి వెళ్తున్నాయన్నారు. భూములను అప్పజెప్పే ఈ విధానాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

### 42 శాతం హామీ.. ఇచ్చింది 17 శాతం

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు మోసం చేసిందని కేటీఆర్ దుయ్యబట్టారు. గత ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 17 శాతం మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొందని విమర్శించారు. రిజర్వేషన్ల పేరుతో నాటకాలాడుతున్న కాంగ్రెస్ పార్టీకి బీసీ సోదరులు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను కేసీఆర్ ప్రభుత్వం 90 శాతం పూర్తి చేయగా.. మిగిలిన 10 శాతం పనులను కూడా రేవంత్‌రెడ్డి పూర్తి చేయలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ఎన్టీఆర్ లాంటి మహానాయకుడే కల్వకుర్తిలో ఓడిపోయారని, రాజకీయాల్లో గెలుపోటములు సహజమని కార్యకర్తలకు కేటీఆర్ ధైర్యం చెప్పారు. రానున్న రోజుల్లో పార్టీ సభ్యత్వ నమోదుతో పాటు క్షేత్రస్థాయిలో పార్టీ కమిటీలను నియమించనున్నట్లు కేటీఆర్ తెలిపారు.

### రాజకీయాల్లో గెలుపోటములు సహజం

రాజకీయాల్లో గెలుపోటములు సహజమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ టీఆర్ అన్నారు. మళ్లీ గెలుస్తాం.. అధికారంలోకి వస్తామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి ఏపీలో కల్వకుర్తిలో ఎన్టీఆర్ కూడా ఓడిపోయారని ఆయన గుర్తుచేశారు. అసలు యుద్ధం 2028లో ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజల సమక్షంలో బయటపెడుదామని పిలుపునిచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు జరిగాయి. తెంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బానిసత్వంలేని ఒ ఒక్క పార్టీ గులాబీ పార్టీ అని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 8 లక్షల ఎకరాల్లో కేసీఆర్ సాగునీరు ఇచ్చారని కేటీఆర్ తెలిపారు. లక్ష్మీదేవిపల్లి 660 మీటర్ల ఎత్తు ఉంటుందని పేర్కొన్నారు. కాళేశ్వరం, పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టులను కేసీఆర్ చేపట్టారని అన్నారు. గొలుసుకట్టు రిజర్వాయర్లను 90 శాతం పనులు పూర్తి చేశారని తెలిపారు. ఒక పంపును కూడా కేసీఆర్ ప్రారంభించారని చెప్పారు. పాలమూరు ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టడం తప్ప రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు.




# కార్మిక వర్గ పోరాటాలు ఉధృతం చేయాలి: కె.సూర్యం

భద్రాద్రి కొత్తగూడెం, (ఉదయ గీతిక న్యూస్)-నవంబర్ 27:




ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శిక్షణ తరగతులు స్థానిక కొత్తగూడెం ఉర్దూగర్లో ప్రారంభమయ్యాయి. ఆర్. మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మొదటి సెషన్ లో అంశం, కార్మిక చట్టాలు, మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు కోడ్స్, పై క్లాస్కు అధ్యక్షులుగా వైగోపాలరావు టీచర్గా రాష్ట్ర అధ్యక్షులు కే సూర్యం ప్రారంభిస్తూ పాల్గొని మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న హక్కులు, వేతనాల చెల్లింపు చట్టం 1936 కనీస వేతనాలు చట్టం 1948, బోనస్ చెల్లింపు చట్టం 1963, సమాన పనికి సమాన వేతన చట్టం 1976, ఈ నాలుగు చట్టాలను కలిపి మోడీ ప్రభుత్వం వేతనాల కోడుగా నిర్ణయించింది. 2) పారిశ్రామిక వివాదాల చట్టం 1947 ట్రేడ్ యూనియన్ యాక్ట్ 1926 ఇండస్ట్రియల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ 1946, ఈ మూడు చట్టాలను కలిపి పారిశ్రామిక సంబంధాల కో రూపొందించారు. ఎంప్లాయిస్ కాంపెన్ సే షన్, యాక్టు 1923 ఈఎస్ఐ యాక్ట్, 1948, తదితర 9 చట్టాలను కలిపి, సాంఘిక భద్రత కోడుగా రూపొందించారు. మిగతా ఏడు చట్టాలను కలిపి భద్రతా పని ప్రదేశం సంబంధించిన ఒక కోడుగా రూపొందించారు ఒక కోడుగా రూపొందించారు. ఈ కోడ్స్ కార్మిక వర్గానికి నష్టకరమైనవి, ఈ లేబర్ కోడ్స్ రద్దు కొరకు కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని సూర్య గారు పిలుపునిచ్చారు. రెండవ సెషన్ అధ్యక్ష వర్గంగా నుపా భాస్కర్ క్లాస్ టీచర్గా CPI(ML) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేచ్చల రంగారెడ్డి గారు ప్రస్తుత రాజకీయ పరిస్థితులు అనే అంశం బోధిస్తూ, పాలకవర్గ పార్టీలన్నీ కార్మికుల శ్రమను దోచుకోవడమే ప్రధాన ఎజెండగా పెట్టుకుంటున్నారని అన్నారు. మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ కానీ చాలా రోజుల తర్వాత అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం గానీ, ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని అన్నారు. మోడీ ప్రభుత్వం రైతు నల్ల చట్టాలను రైతులను లేకున్న చేస్తుందన్నారు తెచ్చి రైతులను తీవ్ర ఇబ్బందులను పెడుతుందన్నారు. దేశంలో ఈ మోడీ ప్రభుత్వంలో అన్ని రంగాలు కుదేలు అయ్యాయని అన్నారు. మోడీని నమ్ముకున్న అంబానీ ఆదోనిలో మాత్రం అపర కుబేరలఅవుతున్నారని అన్నారు. కార్మిక వర్గం నాలుగు లేబర్ కోడ్స్ రద్దయ్యే వరకు పోరాడాల్సిన ఉందని కార్మిక వర్గానికి సిపిఐ ఎంఎల్ మాస్ లేని ప్రజాపందా పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో, పార్టీ కొత్తగూడెం డివిజన్, జాటోత్ కృష్ణ, టి యు సి ఐ కార్యదర్శి జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, జిల్లా అధ్యక్షులు బుర్ర వీరభద్రం, మల్లెల వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్ రాజశేఖర్, వేముల గురునాథం, మిట్టపల్లి రాజేందర్, బి మల్సూర్, వేల్పుల రమేష్, జరుపుల సుందర్ సంజీవరెడ్డి జాన్, రహమత్ సుజాత, ఉమా ఎల్లబాయ్, శ్యామ్, మదర్, బత్తుల ఆంజనేయులు, ఐలయ్య గొట్టే రవి తదితరులు పాల్గొన్నారు.



## ఇండస్ట్రియల్ ల్యాండ్ పాలసీ

# కొత్తదేం కాదు

- బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే దీనిపై చర్చ జరిగింది
- విద్యుత్ కేంద్రాల నిర్మాణంలో అవినీతి లేదు: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, (ఉదయ గీతిక న్యూస్)-నవంబర్ 27:

ఇండస్ట్రియల్ ల్యాండ్ పాలసీ తమ ప్రభుత్వం కొత్తగా తెచ్చింది కాదని, దీనిపై గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే చర్చ జరిగిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. దీనిని కాంగ్రెస్ ప్రభుత్వం పనిగట్టుకొని తెచ్చినట్లుగా ప్రతిపక్షాలు గొడవ చేస్తున్నాయని విమర్శించారు. మంత్రితో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా గురువారం గాంధీభవన్‌లో ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తల నుంచి ఆయన వినతిపత్రాలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ.. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా, ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకే పరిశ్రమలను నగరం బయటకుపంపుతున్నట్లు చెప్పారు. ఇండస్ట్రియల్ పాలసీ అత్యంత పారదర్శకంగా ఉందని, ఎలాంటి కుంభకోణానికి అస్కారం లేదని మంత్రి ఉత్తమ్ స్పష్టంచేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నేతలకు ఈ పాలసీ అర్థం కాలేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే ఈ విధానాన్ని రద్దు చేస్తామని ఆ పార్టీ నేతలు మాట్లాడుతున్నారని, ఆ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చేదీ లేదు.. పాలసీని మార్చేదీ లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నట్లుగా.. విద్యుత్ కేంద్రాల నిర్మాణంలో ఎలాంటి అవినీతి జరగలేదని స్పష్టంచేశారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన భద్రాద్రి కొత్తగూడెం పవర్ ప్రాజెక్టే పెద్ద కుంభకోణమని ఆరోపించారు. ఇండియా బుల్ అనే కంపెనీ నుంచి ఉపయోగంలో లేని పరికరాలు కొనుగోలు చేసి సబ్ క్రిటికల్ సాంకేతిక పరిజ్ఞానంతో ఈ కేంద్రాన్ని నిర్మించారని, ఇప్పుడు అది ఎందుకూ ఉపయోగించలేని పరిస్థితి ఉందని చెప్పారు.

# బీసీల గొంతు కోసింది బీఆర్ఎస్సే..

- స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు తగ్గించింది ఆ ప్రభుత్వమే
- పార్టీ పరంగా ఇచ్చేందుకు సిద్ధమా?: సీతక్క

హైదరాబాద్, (ఉదయ గీతికన్యూస్):

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతంగా ఉన్న రిజర్వేషన్లను.. 2019లో 22 శాతానికి తగ్గించి ఆ వర్గాల గొంతు కోసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క విమర్శించారు. ఈ అన్యాయాన్ని రాష్ట్రంలోని బీసీ ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని అన్నారు. బీసీ రిజర్వేషన్లపైబీఆర్ఎస్ నేత కేటీఆర్ అసత్య ప్రచారాన్ని ఆ వర్గాలు నమ్మబోరని పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లు ఇచ్చేందుకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధమా? అని సవాల్ విసిరారు. 2019 స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రం యూనిట్‌గా రిజర్వేషన్ విధానాన్ని ఖరారు చేస్తే.. సుప్రీంకోర్టు తప్పు పట్టిందని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే సర్పంచ్ రిజర్వేషన్లను మండలం యూనిట్‌గా, వార్డు సభ్యుల రిజర్వేషన్‌ను గ్రామ పంచాయతీ యూనిట్‌గా పరిగణనలోకి తీసుకున్నామని, భద్రాచలం, ములుగు, ఆదిలాబాద్ వంటి ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులకు 100 శాతం రిజర్వేషన్ కేటాయించామన్నారు. బీఆర్ఎస్ నేతలు రాజకీయ ప్రయోజనాల కోసం కులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

## కాళోజీ వర్సిటీ

# అవినీతిపై చర్యలేవీ?

హైదరాబాద్, (ఉదయ గీతిక న్యూస్)-నవంబర్27:

కాళోజీ యూనివర్సిటీ కేంద్రంగా జరుగుతున్న అవినీతి బాగోతం పై సమగ్ర విచారణ జరిపించి, చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర గవర్నర్, జాతీయ వైద్యమండలి (ఎన్ఎంసీ) చైర్మన్‌కు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు గురువారం లేఖ రాశారు. కాంగ్రెస్ పాలనలో ప్రతిష్ఠాత్మక కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం.. అవినీతి, అక్రమాలు, వివాదాలకు నిలయంగా మారడం అత్యంత శోచనీయమని పేర్కొన్నారు. విద్యాసంస్థలు సైతం అవినీతికి కేంద్రంగా మారడం రాష్ట్ర ప్రభుత్వ దిగజారుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విలువల్లేని తనానికి నిదర్శనమని విమర్శించారు. వైద్య విద్య మారుల రీ–వాల్యుయేషన్ ప్రక్రియపై వరుసగా తీవ్రమైన ఆరోపణలు వస్తున్నప్పటికీ, ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉన్నదని నిలదీశారు. పీజీ వైద్య పరీక్షల్లో ఫెయిలైన ఐదుగురు విద్యార్థులు, కొద్ది రోజులకే ఎలా పాస్ అవుతారని ప్రశ్నించారు. ఈ అక్రమాల వెనుక విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ నందకుమార్‌రెడ్డి సూత్రధారి అని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నప్పటికీ, ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

# ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ

- పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో డీజీపీ శివధర్‌రెడ్డి దిశా నిర్దేశం

హైదరాబాద్, (ఉదయ గీతిక న్యూస్)-నవంబర్27:

రాష్ట్రంలో జరగబోయే పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతం గా నిర్వహించేందుకు అన్ని స్థాయిల పోలీస్ అధికారులు కృషి చేయాలని డీజీపీ బి.శివధర్‌రెడ్డి ఆదేశించారు. ఎన్నిక నిర్వహణపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ కమిషనరేట్ మినహా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీ మొదలు కొని స్టేషన్ హౌస్ ఆఫీసర్ల స్థాయి వరకు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీ/గ్రామీణ ప్రాంతాల్లో జరిగే పంచాయతీ ఎన్నికలు సజావుగా, ఎలాంటి అవాంతరాల్లేకుండా జరిగేలా పటిష్ట చర్యతీసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. నిబంధన ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని, ఆరోపణలకు ఆస్కారం ఇవ్వకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో శాంతి భద్రత అదనపు డీజీపీ మహేష్ ఎం భగవత్, మల్టీ జోన్ 2 అడిషనల్ డీజీపీ డీఎస్ చౌహాన్, మల్టి జోన్–1 ఐజీపీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, ఏఐజీ రమణ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు బాస్కెట్‌బాల్ ప్లేయర్ మృతి?

హరియాణాలో విషాదం జరిగింది. ఆ రాష్టానికి చెందిన హార్దిక్ (16) అనే జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు ప్రాక్టీస్ చేస్తుండగా ప్రమాదవశాత్తూ బాస్కెట్‌బాల్ హూప్ పోల్ మీద పడడంతో కోర్టులోనే మృతి చెందాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.16 ఏళ్ల బాస్కెట్‌బాల్ ఆటగాడు హార్దిక్ లఖన్ మజ్రా గ్రామంలోని స్పోర్ట్స్ గ్రౌండ్‌లో బాస్కెట్‌బాల్ కోర్టులో ప్రాక్టీస్ చేసేందుకు వెళ్లాడు. ప్రాక్టీస్ సమయంలో బాస్కెట్‌బాల్ హూప్‌ను పట్టుకొని వేలాడుతుండగా, అకస్మాత్తుగా పోల్ విరిగి అతడి ఛాతిపై పడింది. దీంతో హార్దిక్ అక్కడికక్కడే కుప్పకూలాడు. ఆ సమయంలో అక్కడే కోర్టులో ఉన్న ఇతర ప్లేయర్లు వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించారు. కానీ అప్పటికే హార్దిక్ మృతి చెందినట్లు తెలుస్తోంది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.స్కెట్‌బాల్?లో అద్భుతమైన ప్లేయర్?గా గుర్తింపు తెచ్చుకున్న హార్దిక్ భారత జట్టుకు ఎంపికయ్యాడు. అతను ఇటీవల భారత జట్టు శిబిరం నుంచి తిరిగి వచ్చి, రానున్న పోటీలకు సన్నద్ధమవుతున్నాడు. కానీ ఇంతలోనే ఇలా జరగడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. తమ కుమారుడు బాస్కెట్?బాల్?లో అద్భుతంగా రాణించి పేరు సంపాదిస్తాడనుకుంటే, విధి ఇలా చేసిందంటూ అతడి తల్లిదండ్రులు విలపించారు. కాగా, హార్దిక్?కు ఒక తమ్ముడు ఉన్నాడు. అతను కూడా మంచి బాస్కెట్‌బాల్ ఆటగాడే కావడం విశేషం.కాగా, రెండు రోజుల కిందట అదే రాష్ట్రం జజ్జర్ జిల్లాలోని బహదూర్‌గఢ్‌లోని హొషియార్ సింగ్ స్పోర్ట్స్ స్టేడియంలో ఇలాంటి ఘటనే జరిగింది. 15ఏళ్ల అమన్ అనే బాస్కెట్?బాల్ ఆటగాడు కూడా ఇదే తరహాలో ప్రాణాలు కోల్పోయాడు. కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో అమన్?పై బాస్కెట్‌బాల్ స్తంభం మీద పడడంతో మృతి చెందాడు. దీంతో హరియాణాలో క్రీడా మౌలిక సదుపాయాల పరిస్థితులపై అక్కడి ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్వహణ పనులు సకాలంలో జరిగితే ఇలాంటి ప్రమాదాలు జరిగేది కావని అభిప్రాయపడుతున్నారు.






# నన్ను లాక్కండి రావుగారూ





క్రికెటర్ స్మృతి మంధాన– మ్యాజిక్ కంపోజర్ పలాష్ ముచ్చల్ వివాహం అస్మాత్తుగా ఆగిపోయినప్పటి నుంచి ఊహాగానాలు, పుకార్లతో ఇంటర్‌నెట్ నిండిపోతోంది. సోషల్ మీడియాలో ఒకటే రచ్చ నడుస్తోంది. ఈ క్రమంలోనే పలాష్ ముచ్చల్‌కు వేరే వాళ్లతో సంబంధాలు ఉన్నాయని కూడా ప్రచారం మొదలైపోయింది. మేరీ డి'కోస్టాతో చాటింగ్ కూడా వైరల్ అయ్యింది. దీంతో స్మృతి, పలాష్ మధ్య బ్రేకప్ అయిందని కూడా ప్రచారం సాగుతోంది. ఇంతలో మేరీ డి'కోస్టా సోషల్ మీడియాలో స్పందించారు. నన్ను లాక్కండి రావుగారూ అన్నట్టు క్లారిటీ ఇచ్చేశారామె. స్మృతి, పలాష్ పెళ్లికి బ్రేక్ పడిన తర్వాత డి'కోస్టా రెడ్డిట్‌తో అతనికి రిలేషన్ ఉందని పుకార్లు మొదలయ్యాయి. ఇంతలో వారిద్దరి మధ్య జరిగిందని చెప్పే ఛాటింగ్ సోషల్ మీడియాలో కనిపించింది. అంతే నెటిజన్లు కామెటంప్స చేయడం మొదలు పెట్టారు. ఈ చాట్‌లు వైరల్ అయిన కాసేపటికే సోర్స్‌లో పోస్టులు డిలీట్ చేశారు. అయినా సరే ప్రచారం మాతత్రం ఆగలేదు. దీంతో ఈ వివాదం చుట్టూ అనేక అనుమానాలు నెలకొన్నాయి. జరుగుతున్న ప్రచారంపై ఇన్‌స్టాగ్రామ్‌లో డి'కోస్టా స్పందించారు. తాను పలాష్ ముచ్చల్‌ను ఎప్పుడూ కలవలేదని తేల్చి చెప్పారు. "మొదట, చాటింగ్ 2025 ఏప్రిల్ 29, మే 30 మధ్య జరిగింది, కాబట్టి ఆ పరిచయం ఒక నెల మాత్రమే కొనసాగింది. నేను అతన్ని ఎప్పుడూ కలవలేదు. నేను అతనితో ఏ విధంగానూ సంబంధం పెట్టుకోలేదు. ఈ విషయాన్ని స్పష్టం చేయాలనుకుంటున్నాను" అని ఆమె ఇన్‌స్టాగ్రామ్ నోట్‌లో రాసింది. పెళ్లి టైంలోనే చాట్‌లు బయటు రావడంపై కూడా అమె స్పందించారు. చాలా కాలం క్రితమే వాటిని పోస్టు చేసినట్టు వెల్లడించింది. "ప్రజలు 'ఇప్పుడు దీని గురించి ఎందుకు మాట్లాడాలి?' అని అడుగుతున్నారు. నిజం ఏమిటంటే, నేను జూలైలో ఈ వివరాలు వెల్లడించాను, కానీ ఆ సమయంలో అతను ఎవరో ఎవరికీ తెలియదు, కాబట్టి అది పెద్దగా ఎవరూ పెట్టించుకోలేదు," అని ఆమె చెప్పింది. డి'కోస్టా కూడా తనపై వచ్చిన విమర్శలు తన పాత్ర గురించి వస్తున్న ఆరోపణలను తిప్పికొట్టింది. తాను కొరియోగ్రాఫర్ కాదని చెప్పింది. పలాష్ చేతిలో మోసపోయిన వ్యక్తిని కూడా కాదని పేర్కొంది. "నేను ఎవరో అనే దానిపై కూడా చాలా గందరగోళం ఉంది. నేను స్పష్టం చేయాలనుకుంటున్నాను, నేను కొరియోగ్రాఫర్ కాదు, అతను మోసం చేసిన వ్యక్తిని కూడా కాదు" అని ఆమె రాసిన నోట్‌లో ఉంది. స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్ నవంబర్ 23న మహారాష్ట్రలోని సాంగ్లిలో వివాహం చేసుకోవాల్సి ఉంది. స్థానిక రిసార్ట్‌లో సంగీత్ , హల్దీ వేడుకలతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అయితే, స్మృతి తండ్రి గుండె సంబంధిత అనారోగ్య సమస్యతో ఆసుపత్రిలో చేరడంతో వేడుకలు అకస్మాత్తుగా ఆగిపోయాయి. ఈ పరిణామాలు కుటుంబ సభ్యుల వివాహాన్ని వాయిదా వేసేలా చేశాయి. ఈ ఊహాగానాలకు తోడుగా, స్మృతి తన నిశ్చితార్థం, వివాహానికి ముందు పోస్టలన్నింటినీ ఇన్‌స్టాగ్రామ్ నుంచి తొలగించింది. వేడుకలో పాల్గొన్న జెమిమా రోడ్రిగ్స్‌తో సహా ఆమె సహచరులు కూడా సైలెంట్‌గగా వీడియోలను తొలగించారు. అదే సమయంలో ఒత్తిడి కారణంగా పలాష్ ముంబై ఆసుపత్రిలో చేరారు. పెరుగుతున్న పుకార్ల మధ్య, పలాష్ కజిన్ నీతి తక్ స్పందించారు. ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన మెసేజ్‌లో ధృవీకరించని వాదనల ఆధారంగా అభిప్రాయాలను ఏర్పరచుకోవద్దని కోరారు. "పలాష్ నేడు క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నాడుబీ మీరందరూ నిజం తెలియకుండా పలాష్‌ను తప్పుగా చిత్రీకరించొద్దు" అని రాశారు.

# అత్యంత ఖరీదైన క్రీడాకారిణిగా దీప్తి శర్మ

మహిళల ప్రీమియర్ లీగ్ 2026 వేలం మార్కీ ప్లేయర్స్‌తో ప్రారంభమైంది, ఈ కేటగిరీలో మొత్తం 8 మంది క్రీడాకారులు ఉన్నారు. 7 మార్కీ క్రీడాకారులకు వారి జట్లు లభించాయి, అయితే ఈ రౌండ్‌లో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, అలీసా హీలీని ఎవరూ కొనలేదు. ఈ రౌండ్‌లో అత్యంత ఖరీదైన క్రీడాకారిణి ఆల్ రౌండర్ దీప్తి శర్మ, యూపీ వారియర్స్ ఆమె కోసం ఆటీఎం ని ఉపయోగించింది. దీప్తి శర్మ తిరిగి యూపీ వారియర్స్‌కు వెళ్లడంపై సంతోషం వ్యక్తం చేస్తూ జియోహాట్‌స్టార్‌లో మాట్లాడుతూ, "చాలా బాగుంది. నేను యూపీకి చెందినదాన్ని, కాబట్టి ఏదో ఒక విధంగా ఈ జట్టుతో నాకు అనుబంధం ఉంది. ఇక్కడి నిర్వహణ చాలా బాగుంది. మహిళల ప్రీమియర్ లీగ్ నా ప్రదర్శనను మెరుగుపరచడానికి చాలా సహాయపడింది." దీప్తి శర్మ మహిళల ప్రీమియర్ లీగ్ 2026 వేలం జాబితాలో మూడో స్థానంలో ఉంది, ఆమెకు ముందు అలీసా హీలీని ఎవరూ కొనలేదు. హీలీని కొనకపోవడం అందరికీ ఆశ్చర్యం కలిగించింది. చాలాసేపు దీప్తిపై కూడా ఏ జట్టు బిడ్ వేయలేదు, చివరకు ఢిల్లీ ఆమెపై ఆమె బేస్ ప్రైస్‌తో బిడ్ వేసింది. ఆ తర్వాత ఏ జట్టు ఆసక్తి చూపించకపోవడంతో ఆమె ఢిల్లీకి అమ్ముడుపోయింది. కానీ యూపీ ఆమెపై ఉపయోగించింది, ఆ తర్వాత ఢిల్లీ తన తుది ధర 3 కోట్ల 20 లక్షల రూపాయలుగా పేర్కొంది. యూపీ ఉపయోగిస్తూ దీప్తిని కొనుగోలు చేసింది. మార్కీ రౌండ్‌లో యూపీ వారియర్స్ ముగ్గురు ఆటగాళ్లను కొనుగోలు చేసింది. దీప్తి శర్మ (3.2 కోట్లు)తోపాటు ఈ





రౌండ్‌లో సోఫీ ఎక్లెస్టన్ (85 లక్షలు), మెగ్ లానింగ్ (1.9 కోట్లు)ను కూడా కొనుగోలు చేసింది. ఈ రౌండ్‌లో గుజరాత్ జెయింట్స్ ఇద్దరి ఆటగాళ్లను (సోఫీ డివైన్, రేణుకా సింగ్) తమ జట్టులో భాగం చేసుకుంది. ఆశా శోభనను యుపి వారియర్స్ సొంతం చేసుకుంది. ఇతర జట్లు కూడా శోభనపై ఆసక్తిని వ్యక్తం చేయడంతో ఆమె ధర 30 లక్షల రూపాయల నుంచి 1 కోటి రూపాయలకు పెరిగింది. ఆశా బేస్ ధర 30 లక్షల రూపాయలు ఈ వేలంలో ఆమె మునుపటి ఎడిషన్ కంటే 11 రెట్లు ఎక్కువ డబ్బు అందుకుంది. ఆశా శోభన మార్చి 16, 1991న కేరళలోని త్రివేండ్రంలో జన్మించిన ఆల్ రౌండర్. 34 ఏళ్ల ఆమె ఇప్పటివరకు భారతదేశం తరపున రెండు వన్డేలు, ఆరు టి20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడింది. ఆమె ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2022/23, 2023/24 ఎడిషన్‌లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఆడింది.

ఆశా శోభన ఇప్పటివరకు ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఆర్‌సిబి తరపున 15 మ్యాచ్‌లు ఆడి 17 వికెట్లు పడగొట్టింది. ఆమె బ్యాటింగ్‌తో అంతగా ఆకట్టుకోలేకపోయినప్పటికీ, ఆమెకు ఆ సామర్థ్యం ఉంది. 2026 ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ వేలంలో ఆశా శోభన దుమ్మురేపింది. గత సంవత్సరం కంటే 11 రెట్లు ఎక్కువ సంపాదించింది. రాబోయే ఎడిషన్ కోసం, ఆమె బేస్ ధర ?30 లక్షలుగా నిర్ణయించింది. ఆమె ధర ?1 కోటికి చేరుకుంది.

# నా భవిష్యత్?పై నిర్ణయం తీసుకోవాల్సింది బీసీసీఐనే


## భారత కోచ్ గంభీర్ సంచలన కామెంట్స్

గువాహటి టెస్టులో సౌతాఫ్రికాపై భారత్ ఘోర ఓటమి చవిచూసింది. 408 పరుగుల తేడాతో చిత్తుగా ఓడింది. పరుగుల పరంగా టెస్టు క్రికెట్? చరిత్రలో టీమ్‌ఇండియాకు ఇదే అతి పెద్ద ఓటమి. దీంతో సౌతాఫ్రికాతో రెండు టెస్టు మ్యాచ్?ల సిరీస్?లో భారత్ క్లీన్?స్వీప్ అయ్యింది. అయితే ఈ సిరీస్ ఫలితంతో హెడ్? కోచ్ గౌతమ్ గంభీర్?పై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. అతడి కోచింగ్ పీరియడ్?లోనే గతేడాది స్వదేశంలో న్యూజిలాండ్?పైనా 3–0తో భారత్ క్లీన్?స్వీప్? అయ్యింది. ఒక కోచ్? పీరియడ్?లో స్వదేశంలో భారత్ రెండుసార్లు క్లీన్?స్వీప్ అవ్వడం ఇదే తొలిసారి. దీంతో గంభీర్?పై ఒత్తిడి పెరుగుతోంది. అతడు తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలే వల్లే జట్టుకు ఈ పరిస్థితి అంటూ నెటిజన్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో సౌతాఫ్రికాతో రెండో టెస్టు మ్యాచ్ అనంతరం స్వయంగా గంభీర్ ప్రెస్ కాన్ఫరెన్స్?లో పాల్గొన్నాడు. ఇందులో కోచ్?గా తన భవిష్యత్ ఏంటని మీడియా ప్రశ్నించగా, గంభీర్ సంచలన కామెంట్స్ చేశాడు. నా భవిష్యత్?పై నిర్ణయం తీసుకోవాల్సింది బీసీసీఐనే. అంతిమంగా భారత్?లో క్రికెటే ముఖ్యం. నేను కాదు. ఈ విషయాన్ని నేను కోచ్?గా బాధ్యతలు తీసుకున్న రోజే చెప్పాను. ఈరోజు కూడా అదే చెబుతున్నా. అయితే ఇంగ్లాండ్? సిరీస్?లో అద్భుతమైన ఫలితాలు రాబట్టింది కూడా మేమే అనే విషయాన్ని జనాలు అని మర్చిపోతున్నారు. కానీ అందరూ న్యూజిలాండ్ సిరీస్? గురించే మాట్లాడుతున్నారు'అలా అయితే ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ ట్రోఫీలు కూడా గెలిచింది నా కోచింగ్ పీరియడ్?లోనే. ఇప్పుడున్న జట్టులో కుర్రాళ్లే ఎక్కువ. వాళ్లకు ఉన్న అనుభవం తక్కువ. కుదురుకోవడానికి వాళ్లకు కాస్త సమయం పడుతుందని నేను ఇదివరకే చెప్పాను. కుర్రాళ్లుకు ఇంకా టైమ్ ఇవ్వాలి. అయినా ఓటమిపై అందర్నీ నిందించాలి. ఓటమికి అందరిదీ బాధ్యతే' అని గంభీర్ అన్నాడు.తాజా




ఓటమితో భారత్ స్వదేశంలో ఆడిన గత 7 మ్యాచ్?ల్లో ఐదింట ఓటమిపాలైంది. ఇక గంభీర్ హెడ్? కోచ్?గా బాధ్యతలు తీసుకున్న తర్వాత 19 టెస్టుల్లో 10 మ్యాచ్?ల్లో టీమ్‌ఇండియా ఓడింది. గతేడాది స్వదేశంలో భారత్, న్యూజిలాండ్?ను ఢీ కొట్టింది. ఆ సిరీస్?ను కూడా 3– 0తో కోల్పోయింది. ఆ తర్వాత ఆస్ట్రేలియా పర్యటలోనూ భారత్ విఫలమైంది. ఆసీస్?తో ఆడిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీని టీమ్‌ఇండియా 1– 3 కోల్పోయింది. అయితే ఈ ఏడాది యంగ్ ప్లేయర్లతో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లిన టీమ్‌ఇండియా మంచి ఫలితం రాబట్టింది. ఐదు మ్యాచ్?ల సిరీస్?ను 2–2తో డ్రా చేసుకుంది.స్వదేశంలో సౌతాఫ్రికాపై వైట్?వాష్?కు గురికావడం భారత్?కు 25ఏళ్లలో ఇదే తొలిసారి. చివరిసారిగా సౌతాఫ్రికా 2000 సంవత్సరంలో భారత్?ను క్లీన్?స్వీప్ చేసింది. అంతేకాకుండా ఈ సిరీస్?లో రెండు టెస్టుల్లోనూ భారత్ నుంచి ఏ ఒక్క బ్యాటర్ కూడా మూడంకెల స్కోర్ అందుకోలేదు. గత 30ఏళ్లలో స్వదేశంలో టెస్టు సిరీస్?లో టీమ్‌ఇండియా ప్లేయర్లు సెంచరీ చేయకపోవడం ఇదే తొలిసారి.

# శ్రీచరణికి కోటి 30 లక్షలు





వుమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) మెగా వేలంలో టీమిండియా స్టార్ స్పిన్నర్, తెలుగు తేజం శ్రీ చరణికి రూ. 1.30 కోట్ల జాక్‌పాట్ ధర దక్కింది. దేశ రాజధాని న్యూఢిల్లీ వేదికగా గురువారం జరిగిన మెగా వేలంలో ఈ కడప బిడ్డను ఢిల్లీ క్యాపిటల్స్ కొనుగోలు చేసింది. రూ.30 లక్షల కనీస ధరతో వేలంలోకి వచ్చిన శ్రీచరణి కోసం యూపీ వారియర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ తీవ్రంగా పోటీపడ్డాయి. చివరకు ఢిల్లీ క్యాపిటల్స్ రూ.1.30 కోట్ల రికార్డ్ ధరకు సొంతం చేసుకుంది. గత సీజన్‌లోనూ శ్రీ చరణి ఢిల్లీ క్యాపిటల్స్‌కే ఆడింది. రూ. 50 లక్షల భారీ ధరకు ఈ తెలుగు తేజాన్ని ఢిల్లీ కొనుగోలు చేసింది. డబ్ల్యూపీఎల్ 2025 సీజన్‌లో రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడిన శ్రీ చరణి.. 4 వికెట్లతో అద్వితీయమైన ప్రదర్శన కనబర్చింది. ఈ అద్భుత ప్రదర్శనతోనే టీమిండియాకు ఆడే అవకాశం అందుకున్న శ్రీచరణి ఏకంగా.. మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీకి ఎంపికైంది.మెగా టోర్నీలో 21 ఏళ్ల శ్రీ చరణి అదరగొట్టింది. లెఫ్టార్మ్ స్పిన్నర్ అయిన ఈ ఆంధ్రా అమ్మాయి 9 మ్యాచ్‌ల్లో 4.96 ఎకానమీతో 14 వికెట్లు పడగొట్టింది. ఈ 9 మ్యాచ్‌ల్లో ఒక్క మ్యాచ్ మినహా.. ప్రతీ మ్యాచ్‌లో వికెట్ తీసింది. ముఖ్యంగా సెమీస్, ఫైనల్లో ఆమె కట్టుదిట్టమైన బౌలింగ్ టీమిండియా విజయానికి బాటలు వేసింది. ఈ టోర్నీలో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలిచింది. ఈ ప్రదర్శనే వేలంలో శ్రీ చరణి కోట్లు పలికేలా చేసింది. డబ్ల్యూపీఎల్ చరిత్రలో ఇదే తొలి మెగా ఆక్షన్ కాగా.. మల్లికా సాగర్ ఆక్షనీర్‌గా వ్యవహరిస్తోంది. ఆస్ట్రేలియా క్రికెటర్ అలీసా హీలీతో మెగా వేలం ప్రారంభం కాగా.. ఆమెను తీసుకోవడానికి ఫ్రాంచైజీలు ఆసక్తి చూపించలేదు. దాంతో ఆమె తొలి రౌండ్‌లో అన్‌సోల్డ్‌గా నిలిచింది. మరోసారి ఆమె పేరును వేలం వేసే అవకాశం ఉంది. న్యూజిలాండ్ ప్లేయర్ సోఫీ డివైన్‌ను గుజరాత్ జెయింట్స్ రూ.2 కోట్లకు కొనుగోలు చేయగా.. కివీస్‌కే చెందిన అమెలియా కేర్‌ను ముంబై ఇండియన్స్ రూ.3 కోట్లకు తీసుకుంది. భారత పేసర్ రేణుకా సింగ్‌ను గుజరాత్ జెయింట్స్ రూ.60 లక్షలకు కొనుగోలు చేసింది. ఇంగ్లండ్ ప్లేయర్ సోఫీ ఎక్లిస్టోన్‌ను రూ.85 లక్షలకు యూపీ వారియర్స్ ఆర్‌టీఎమ్ కార్డ్ ద్వారా రిటైన్ చేసుకుంది. సౌతాఫ్రికా కెప్టెన్ లారా వొల్వార్ట్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ రూ. 1.10 కోట్లకు కొనుగోలు చేసింది.

## విజయ్ దేవరకొండ సినిమాపై ఆసక్తి పెరుగుతోంది

విజయ్ దేవరకొండ, రాహుల్ సాంకృత్యాన్ కాంబోలో వస్తున్న 'వీడీ 14' సినిమాపై ఆసక్తి పెరుగుతోంది. బ్రిటీష్ ఇండియా నేపథ్యంలో, 19వ శతాబ్దపు యదార్థ సంఘటనల ఆధారంగా ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాని తెరకెక్కిస్తున్నారు. ఇందులో రష్మిక మందన హీరోయిన్ గా నటిస్తున్నట్లు సమాచారం. హాలీవుడ్ స్టార్ ఆర్నాల్డ్ వోస్లూ కీలక పాత్ర పోషిస్తున్నట్లు చాలా రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ విషయాన్ని ధృవీకరించే ఓ ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ, డైరెక్టర్ రాహుల్ సాంకృత్యాన్ కాంబోలో ఓ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి 'వీడీ 14' అనే వర్కింగ్ టైటిల్ తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో తీస్తున్నారు. ఇందులో స్టార్ కాస్టింగ్, టెక్నిషియన్స్ భాగం అవుతున్నారు. రెండున్నరేళ్లపాటు ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ మీద వర్క్ చేసిన రాహుల్.. సైలెంట్ గా షూటింగ్ కానిచ్చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి ఓ కీలక సమాచారం బయటకు వచ్చింది. 'వీడీ 14' అనేది బ్రిటీష్ ఇండియా నేపథ్యంలో రూపొందే పీరియాడిక్ యాక్షన్ డ్రామా అని తెలుస్తోంది. 19వ శతాబ్దంలో 1854 నుంచి 1878 మధ్య కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తున్నారు. ఇందులో విజయ్ దేవరకొండ క్యారెక్టరైజేషన్, ఆయన గెటప్ చాలా కొత్తగా ఉంటాయని టాక్. ఇక ఈ సినిమాలో 'మమ్మీ' విలన్ ఆర్నాల్డ్ వోస్లూ నటిస్తున్నట్లు చాలా రోజులుగా వార్తలు వస్తున్నాయి. కనే మేకర్స్ అధికారికంగా ప్రకటించలేదు. అయితే ఇప్పుడు ఈ విషయాన్ని ధృవీకరించే ఓ ఫోటో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.


విజయ్ దేవరకొండ సినిమాలో సౌత్ ఆఫ్రికన్ స్టార్ ఆర్నాల్డ్ వోస్లూ ఓ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఆయన ఇప్పటికే 'వీడీ 14' షూటింగ్ లో జాయిన్ అయినట్లు తెలుస్తోంది. సెట్స్ లో తమిళ యాక్టర్ వినోద్ సాగర్, ఆర్నాల్డ్ కలిసి దిగిన ఓ ఫోటో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. దీంతో హాలీవుడ్ స్టార్ ఈ సినిమాలో నటిస్తున్నారనే విషయం కన్ఫార్మ్ అయింది. ఆయన ఎలాంటి పాత్రలో కనిపించబోతున్నారో అనే ఆసక్తి ప్రేక్షకుల్లో పెరిగిపోయింది.





## ఛాంపియన్ ' భారీ అంచనాలు

' హీరో శ్రీకాంత్ కుమారుడు రోషన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ఛాంపియన్' నుంచి ఫస్ట్ సింగిల్ 'గిరా గిరా' విడుదలైంది. మిక్కీ జే మేయర్ స్వరాలు, రామ్ మిరియాల గానం, కాసర్ల శ్యామ్ సాహిత్యం ఈ గ్రామీణ సాంగ్‌కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిత్రంలో రోషన్ ఫుట్‌బాల్ ప్లేయర్‌గా కనిపిస్తుండగా, హీరోయిన్ అనస్వర రాజన్ 'తాళ్లపూడి చంద్రకళ'గా పరిచయమవుతోంది. గ్రామీణ నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న విడుదల కానుంది. సీనియర్ నటుడు శ్రీకాంత్ తనయుడిగా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చి హీరోగా నిలదొక్కుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు మేక రోషన్ . 'పెళ్లిసందడి'తో మంచి గుర్తింపు తెచ్చుకున్న అతడు నటనలో మెరుగులు దిద్దుకుంటూ క్రమంగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఇప్పుడు ఆయన కెరీర్‌లో కీలక అడుగుగా భావిస్తున్న పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా ' ఛాంపియన్ ' భారీ అంచనాల నడుమ తెరకెక్కుతోంది. ఈ సినిమాలో ఫుట్‌బాల్ ప్లేయర్‌గా రోషన్ నటించడం ఆసక్తిగా మారింది. ప్రదీప్ అద్వైత్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న 'ఛాంపియన్' చిత్రాన్ని స్వప్న సినిమాస్, జీ స్టూడియోస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉంది. డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా ఈ సినిమాను విడుదల చేయాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ప్రేక్షకుల్లో మంచి క్యూరియాసిటీని రేపింది. పీరియాడిక్ వాతావరణం, గ్రామీణ నేపథ్యం, స్పోర్ట్స్ ఎమోషన్స్ అన్నీ కలిసి ఈ సినిమా యూత్ మరియు ఫ్యామిలీ ప్రేక్షకులను బాగా ఆకట్టుకునేలా కనిపిస్తోంది. తాజాగా మూవీ టీమ్ ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేసింది. 'గిర గిర గిరగింగిరా గిరే' అనే ఈ గ్రామీణ మట్టివాసనతో నిండిన పాట మట్టిలో పెరిగిన మనుషుల నైజం, వారి రోజువారీ జీవితాలను సహజంగా చూపిస్తోంది. ప్రముఖ సంగీత దర్శకుడు మిక్కీ జే మేయర్ ఈ సాంగ్‌కు స్వరాలు సమకూర్చగా, రామ్ మిరియాల తనదైన భిన్నమైన ఫోక్ స్టైల్‌తో పాటకు ప్రాణం పోశాడు. కాసర్ల శ్యామ్ రాసిన సాహిత్యం గ్రామీణ వాతావరణాన్ని అచ్చుగుద్దినట్టు ప్రతిబింబించింది.




## ఎట్టకేలకు హిట్ కొట్టిన రామ్ పోతినేని

రామ్ పోతినేని నటిస్తున్న లేటెస్ట్ మూవీ ఆంధ్రకింగ్ తాలూకా.. ఈ సినిమా భారీ అంచనాల మధ్య నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న డైరెక్టర్ పి. మహేశ్ బాబు ఈ సినిమాను తెరకెక్కించాడు. కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర ఈ సినిమాలో ఓ కీలక పాత్రలో నటించాడు. అలాగే రావు రమేష్, మురళీ శర్మ, రాజీవ్ కనకాలు, తులసి, సింధు తులానీ, రాహుల్ రామకృష్ణ, సత్య, వీటీవీ గణేష్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మించారు. ఇక ఈ సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు రావడంతో ప్రీమియర్స్ చూసిన ప్రేక్షకులు సినిమా పై తమ అభిప్రాయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు. ఇక సినిమా బాగుందని.. చాలా కాలం తర్వాత రామ్ మంచి కథతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు అంటున్నారు. రామ్ నటన సినిమాకే హైలైట్ అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. అలాగే ఎట్టకేలకు రామ్ హిట్ కొట్టాడు అంటూ కామెంట్స్ చేస్తున్నారు కొందరు ప్రేక్షకులు. మొత్తానికి ఆంధ్ర కింగ్ తాలూకా సినిమాతో మళ్లీ హిట్ ట్రాక్ లోకి వచ్చాడు రామ్ పోతినేని.




## వివాదాలు ఎదురవుతాయని ఏ రోజూ ఊహించలేదు : కుటుంబ వివాదంపై స్పందించిన మంచు లక్ష్మి

తన కుటుంబంలో ఇలాంటి వివాదాలు ఎదురవుతాయని ఏ రోజూ ఊహించలేదని నటి మంచు లక్ష్మి స్పష్టం చేశారు. సినిమా ప్రచారాల కోసం ఇచ్చే ఇంటర్వ్యూలకు తప్ప, ప్రత్యేకంగా వ్యక్తిగత చర్చల కోసం మాట్లాడటానికి పెద్దగా ఆసక్తి చూపబోనని తెలిపారు. ఇటీవల ఒక పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆమె, తల్లి–సోదరి–కుమార్తెగా తన పాత్రల గురించి మాట్లాడుతూ, తల్లిగా మాత్రం తనను తాను 10కి 10 మార్కులు వేసుకుంటానని చెప్పింది. మంచు కుటుంబంలో జరిగిన విభేదాలపై కూడా ఆమె స్పందించారు. 'దేవుడు ప్రత్యక్షమై ఒక వరం కోరుకోమంటే... మా కుటుంబం మళ్లీ మునుపటిలాగే ఒక్కటిగా మారాలని మాత్రమే అడుగుతానని అన్నారు. ప్రతి కుటుంబంలోనూ గొడవలు ఉండటం సహజమే అయినా, ఎంత విభేదాలు వచ్చినా చివరకు అందరూ కలిసే ఉండాలనే భావన మనసులో నిలిచి ఉండాలని ఆమె పేర్కొన్నారు. భారతీయ కుటుంబాల్లో మాత్రం కొన్ని సందర్భాల్లో కలహాలు జీవితాంతం విరిగిపోనివ్వాలని భావించే ధోరణి కనిపిస్తుందని, అది సరికాదని వ్యాఖ్యానించారు. 'చివరికి మనకుండేది రక్తసంబంధీకులే. కుటుంబాన్ని కలిసి ఉంచేందుకు అవసరమైన పోరాటం చేయాలిబీ దూరం పెంచుకోవడం మాత్రం ఎప్పుడూ సరైంది కాదని తెలిపారు. 'నేను ముంబయిలో ఉన్నాను. ఇక్కడి పరిస్థితులు తెలిసినా బాధపడలేదని కొందరు వార్తల్లో రాశారు. కానీ నేను పొందిన బాధను నాకు మాత్రమే తెలుసనని మంచు లక్ష్మి చెప్పారు. వివాదాలపై తాను మాట్లాడకపోవడంతో, కొందరు తమకు నచ్చినట్లుగా ఊహాగానాలు సృష్టించారని చెప్పారు. అది నా వ్యక్తిగత విషయం. ఇలాంటి సమస్యలు వస్తాయని నేను ఊహించలేదు. వాటిని చూసి షాక్ అయ్యాను. నా కుటుంబం గురించి నేను అనుకున్నది, ఆ పరిస్థితుల్లో నాకు కలిగిన బాధ బయటివాళ్లకు చెప్పాల్సిన అవసరం లేదని భావించానని ఆమె వ్యాఖ్యానించారు.







## ఆన్‌లైన్ వేధింపులపై సమంత పోరాటం

ప్రముఖ నటి సమంత, మహిళలపై ఆన్‌లైన్‌లో పెరుగుతున్న వేధింపులను ఎదుర్కోవడానికి ముందుకు వచ్చారు. ఈ లక్ష్యంతో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో పనిచేస్తున్న 'యూఎన్ విమెన్ ఇండియా'తో కలిసి పనిచేయాలని నిర్ణయించారు. మహిళలపై డిజిటల్ ప్రపంచంలో జరుగుతున్న హింసను నివారించేందుకు నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకూ జరుగనున్న 16 రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో తాను పాల్గొంటున్నట్లు సమంత ఇప్పటికే తెలియజేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా ద్వారా తన 37 మిలియన్ల అనుచరులను ఉద్దేశించి మాట్లాడిన ఆమె, ఆన్‌లైన్ వేధింపులపై తన అనుభవాలను వెల్లడించారు. "సోషల్ మీడియాలో అసభ్య వ్యాఖ్యలు, బెదిరింపులు, డీప్ ఫేక్ చిత్రాలు వంటి అనేక రూపాల్లో మహిళలు దాడులకు గురవుతున్నారు. గతంలో ప్రత్యక్షంగా జరిగే ఈ వేధింపులు ఇప్పుడు డిజిటల్ ప్రపంచానికి మారాయి. ఇవి మనసును దెబ్బతీసేలా, ఆత్మవిశ్వాసాన్ని తగ్గించేలా ఉంటాయి," అని సమంత భావోద్వేగంతో తెలిపారు. తాను కూడా ఇలాంటి పరిస్థితులను పలుమార్లు ఎదుర్కొన్నానని చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం మహిళల్లో ఆన్‌లైన్ హింసపై అవగాహన పెంపొందించడం అని సమంత వివరించారు. డిజిటల్ వేధింపులను అరికట్టేందుకు మరింత ప్రభావవంతమైన వ్యవస్థలు, కఠినమైన చట్టాలు తప్పనిసరిగా అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. యూఎన్ విమెన్ ఇండియా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగం కావడం తనకు గర్వకారణమని సమంత పేర్కొన్నారు.